

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం, 16 ఆగస్టు 2025

8 పేజీలు


## దేశాన్ని అస్థిరపరిచేందుకు యత్నిస్తున్న శక్తుల

# ఆట కట్టించాలి



- ప్రజాస్వామ్యాన్ని, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యక్తులు కావాలి
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ పిలువు



**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** దేశాన్ని అస్థిర పరచేందుకు యత్నిస్తున్న బాహ్య, అంతర్గత శక్తుల ఆటకట్టించి,ప్రజాస్వామ్యాన్ని, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యక్తులు కావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ పిలువునిచ్చారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించి కాకినాడ జిల్లా స్థాయి వేడుకలు శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం పోలీస్, ఎన్.సి.సి. దళాల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించారు. అనంతరం ఆయన ప్రజల నుద్దేశించి ప్రసంగించి, ముందుగా జిల్లా,రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఎన్నో నిరుపమా త్యాగాల వల్ల దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఈస్వేచ్ఛావరాన్ని మనం సద్వినియోగం చేసుకుంటూ దేశాన్ని కాపాడు కోవాలని ప్రజలను కోరారు. దేశ స్వేచ్ఛ కోసం నాటి సమరయోధులు అనుభవించిన కష్టాలను, దేశ విభజన కారణంగా నిర్వాసిత ప్రజలు ఎదుర్కొన్న హింసను మరిచి పోవద్దని, ఏటా జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవాలను ఒక ఆనవాయితీ లా కాకుండా దేశాన్ని పదిల పరచుకోవలసిన భాధ్యతతో, నిబద్ధలతో జరుపుకోవాలని పిల్లలను, పెద్దలను ఆయన కోరారు. నేడు దేశ సమగ్రతను, సుస్థిరతను దెబ్బతీసేం దుకు ఇంటా, బయటా ప్రచ్ఛన్న శక్తులు కుయుక్తులతో పొంచి ఉన్నాయని, వాటిని త్రిప్పి కొట్టేందుకు ప్రజలు అప్రమత్తం కావాలని కోరారు. శాంతి భద్రతలు సుస్థిరంగా ఉన్నపుడే పెట్టుబడులు తరలి వచ్చిదేశ,రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుం దని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి ప్రజలందరూ తోడ్పాటు అందించాలని ఉపముఖ్యమంత్రి కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నేతృత్వంలో దేశం, రాష్ట్రం ప్రగతి పధంలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయని తెలుపుతూ,ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలోను, జిల్లాలోను అమలౌతున్న వివిధ కార్యక్రమాలను

- తరువాయి 2లో..

# రిజిస్ట్రార్ భద్రరావుకు
## ఉత్తమ సేవా పురస్కారం

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందజేత
- ఈ పురస్కారం బాధ్యత పెంచింది: రిజిస్ట్రార్ భద్రరావు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ డివిజన్ స్థాయిలో విధి నిర్వహణలో ఉత్తమ సేవా పురస్కారాన్ని కాకినాడ జాయింట్ టు సబ్ రిజిస్ట్రార్ భద్రరావు అందుకున్నారు. 79వస్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకినాడ పోలీస్ ప్యారేట్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, జిల్లా కలెక్టర్ షాన్మోహన్‌ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని భద్ర రావు అందుకున్నారు. ఈ పురస్కారాన్ని అందుకున్న భద్రరావును పలువురు పెద్దలు, సహచరులు, ప్రజా ప్రతినిధులు అధికారులు గొప్పగాఅభినందించారు. ఈ సందర్భంగా సూర్య ప్రతినిధితో సబ్ రిజిస్టర్ భద్ర రావు మాట్లాడుతూ విధినిర్వహణలో ఉత్తమ సేవా పురస్కారం తనకు లభించడం,ఆ పురస్కారాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తన విధి నిర్వహణలో మరింత బాధ్యతతో మెలిగి ప్రజలందరికీ నాణ్యమైన సేవలు అందించగలనని ఈ ఉత్సాహంతో మరింత గొప్పగా తన విధులు నిర్వహిస్తానని సబ్ రిజిస్టర్ భద్రరావు అన్నారు. భద్రరావును కాకినాడ జాయింట్ వన్ రిజిస్ట్రార్ రామారావు పూలమాలతో అభినందించారు.

# వాడపల్లి ఖ్యాతి
## నలు దిక్కుల చాటుదాం



- స్వాతంత్ర సమరంలో వాడపల్లికి ప్రత్యేక స్థానం
- 12లక్షల విలువైన రెండు బ్యాటరీ కార్లు అందజేత దాతలు
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** భక్తిని, దేశభక్తిని గుర్తుకు తెచ్చేలా కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఖ్యాతిని నలుదిక్కుల చాటేందుకు కృషి చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు, వాడపల్లి ఆలయం వద్ద శుక్రవారం జరిగిన స్వాతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు, 1931 మార్చ్ 30వ తారీఖున వాడపల్లి రథోత్సవంలో భాగంగా ఆంగ్లేయ పాలకులు స్వాతంత్ర సమరయోధులపై జరిపిన దమనకాండను ఆయన గుర్తుచేసుకొని ఉద్వేగానికి గురయ్యారు. భారతదేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధులు నడయాడిన వాడపల్లిని నేడు మనందరం దర్శిస్తూ ఉండటం, ఈ పవిత్ర భూమిలో సంచరిస్తూ ఉండడం మనందరి అదృష్టమని ఆయన వ్యాఖ్యానించారు. త్రివర్ణ పతాకాన్ని రథంలో ఉంచి రథోత్సవం నిర్వహించడానికి పూనుకున్నందుకు నాటి పాలకులు సమరయోధుల ప్రాణాల్ని బలిగొన్నారని, అటువంటి ప్రాంతంలో మనం నేడు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం జరిగిందన్నారు. ఈ స్వేచ్ఛా, స్వాతంత్రాలన్నీ నాటి వీరుల త్యాగ ఫలానికి ప్రతీకలేనని కొనియాడారు.

- తరువాయి 2లో..

# స్వాతంత్ర సమరయోధుల
## పోరాటాలను, త్యాగాలను యువత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి..

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుల పోరాటాలను, త్యాగాలను నేటి యువత స్ఫూర్తిదాయ కంగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు 79వ స్వాతం త్ర్య దినోత్సవం వేడుకలను జిల్లాస్థాయిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ పేరేడ్ కవాతు గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి పోలీస్ బలగాలు ఎన్.సి.సీ., స్కౌట్ విద్యార్థుల, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి భారత దేశం సాధించిన స్వేచ్ఛాయుతానికి చిహ్నంగా శాంతికపోతాలను ఎగురవేశారు. అనంతరం జిల్లా వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితం, అమర వీరుల సమిష్టి త్యాగ ఫలం బ్రిటిష్ బానిస సంకెళ్ళకు చరమ గీతం, భరతావని విముక్తి పొందిన పవిత్ర దినం మన స్వాతంత్ర్య దినోత్సవమన్నారు. ఈ సంవత్సరం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నయా భారత అనే ఇతివృత్తంతో

- తరువాయి 2లో..

# దేశాన్ని అస్థిరపరిచేందుకు యత్నిస్తున్న శక్తుల ఆట కట్టించాలి

మొదటిపేజీ తరువాయి

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివరించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో 67.27 లక్ష మంది తల్లుల ఖాతాలకు 8,745 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం జమ చేసిందన్నారు. దీపం పథకం క్రింద 2 విడతలుగా కోటీ సిలిండర్లు పంపిణీ చేసి, ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తూ 5 ఏళ్లల్లో 13,427 కోట్లు ఖచ్చు చేయడం జరుగుతోం దన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ స్త్రీ శక్తి పథకాన్ని నేటి నుండి అమలుచేస్తోందన్నారు. తాను నిర్వహిస్తున్న శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పంచాయితీలలో జాతీయ పండుగలను నిర్వహించేందుకు కేటాయి స్తున్న నిధులను మైనర్ పంచాయితీలకు 100 రూపాయల నుండి 10 వేల రూపాయలకు, మేజర్ పంచాయితీలకు 250 నుండి 25 వేల రూపాయలకు పెంచామని, సర్పంచుల గౌరవాన్ని ఇనుమడింపచేసామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా రాష్ట్రంలోని 13,326 పంచాయితీలలో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి కొత్త రికార్డును నెలకొల్పామన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 4000 కిమీల సిసి రోడ్లు, 22,500 మిని గోకులాలు, లక్ష నీటి కుంటలు, పశువుల కొరకు 15 వేల నీటి తొట్టెలు గ్రామాల్లో నిర్మించామని తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమం క్రింద కొండ ప్రాంతాల్లోని 625 గ్రామాలను అనుసంధానం చేస్తూ, పియం జనజాతి ఆదివాసీ న్యా య మహాభియాన్ ద్వారా 1,005 కోట్లు ఉపాధి హామీ పథకం నిధులతో 1,069 రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలోని 5 జిల్లాలో 5 కొత్త ప్రోజెక్టులు చేపట్టి 7910 కోట్ల నిధులతో కోటీ 20 లక్షల మంది ప్రజలకు 30 ఏళ్ల త్రాగునీటి అవసరాలు తీర్చే పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంలో అడవుల విస్తీర్ణాన్ని 30 నుండి 37 శాతానికి పెంచేందుకు కోటి మొక్కలు నాటి, క్యూఆర్ కోడ్ ట్రాకింగ్ ద్వారా వాటిని పరిరక్షిస్తున్నామని తెలిపారు. కర్నాటక రాష్ట్ర నుండి కుంకీ ఏనుగులు తెచ్చి ఏనుగుల దాడుల బెడద సమస్యను విజయవంతంగా పరిష్కరించామన్నారు. 1022 కోట్ల నిధులతో అరకులో 61 టూరిజం ప్రోజెక్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఫ్రూగల్ ఇన్నోవేషన్ కార్యక్రమం ద్వారా సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందిస్తున్నామ న్నారు. అలాగే కాకినాడ జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, అన్నదాత సుఖీభవ – పియం కిసాన్ పథకం ద్వారా లక్షా 50 వేల 475 మంది రైతులకు 102 తొలివిడత సహాయాన్ని జమచేసామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తూ 187 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా 2,79,312 మంది విద్యార్థుల తల్లులకు ఒక్కొక్కరికీ 13 వేల రూపాయలు వారి ఖాతాలకు జమ చేసామన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా నిర్వహించి యోగాంధ్ర కార్యక్రమాల్లో పాల్లొన్న 5 వేల మంది యోగా శిక్షకులు, 8 లక్షల మంది జిల్లా ప్రజలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఏ ఆసరా లేని 2,69,158 మంది ప్రజలకు ప్రతి నెలా 116 కోట్లు ఎన్టీఆర్ పింఛన్లుగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 118 కోట్లు వేతనాల కొరకు, 93 కోట్లు మెటీరియల్ కొరకు ఖర్చు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు. 107 జాబ్ మేళాలు నిర్వహించి 7 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా మలిచే లక్ష్యంతో ఇప్పటి వరకూ 308 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు నిర్వహించామని, వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. అనంతరం ఆయన పోలీస్ దళాల మార్చ్ పాస్ట్ ను, వేడుకల సందర్భంగా వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలను, స్టాళ్లను పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, ప్రతిభా విశిష్ట వ్యక్తులు, స్వచ్ఛంద సేవకులకు పురస్కారాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 6 కోట్లు సిఎస్ఆర్ నిధులతో రెడ్ క్రాస్ కేన్సర్ బ్లాక్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి సతీమణి అన్నా లెజ్నెవా, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశే ఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పు, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెందెం దొరబాబు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, రెడ్ క్రాస్ రాష్ట్ర విభాగా చైర్మన్ వై.డి.రామారావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రావులపాలెం పంచాయతీ కార్యదర్శికి ఉత్తమ సేవా పురస్కారం



రావులపాలెం,మేజర్‌న్యూస్: రావులపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎల్.దుర్గా ప్రసాద్‌కు జిల్లా ఉత్తమ సేవా పురస్కారం దక్కింది.

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమలాపురంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్,జిల్లా ఎస్పీ కృష్ణారావు తదితర అధికారులు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని దుర్గాప్రసాద్ అందుకు న్నారు. కోనసీమ ముఖద్వారం రావులపాలెం గ్రామపంచాయతీకి కార్య దర్శిగా పని చేస్తూ పారిశుద్యం, తాగునీరు, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పన్నుల వసూళ్లులో ఆయన చేస్తున్న కృషిగాను ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ పురస్కారం అందుకున్న దుర్గాప్రసాద్ కు ఆ గ్రామ సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరు మునిరెడ్డి, ఎంపీపీ కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, జడ్పీటీసీ కుడిపూడి శ్రీనివాస్, ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# రోటరీ వృద్ధాశ్రమంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ వృద్ధాశ్రమంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ డాక్టర్ సతీష్ స్వాగతం పలికారు. డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుడు ప్రథమ కర్తవ్యం గా ప్రస్తావించారు. భారతదేశం యొక్క ఔన్నత్యం చరిత్ర ద్వారా మనకు తెలుస్తుంది అని అందుకే ఎంతమంది వచ్చినప్పటికీ దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని ఎవ్వరూ అడ్డుకోలేకపోయారన్నారు. వృద్ధాశ్రమంలో ఉన్న వీరంతా స్వాతంత్ర ఫలాలను స్వయంగా అనుభవించిన వారు అనుభవాలు నేటి తరానికి అందించేందుకు కృషి జరగాలన్నారు. సీనియర్ సిటిజన్స్ చరిత్రకు నిలువుటద్దం లాంటివారని, వారిని సంరక్షించడంలో రోటేరియన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ వృద్ధాశ్రమ ఏర్పాటు కూడా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి స్వీయ పర్యవేక్షణలో జరగడం గొప్ప విషయమని వైద్యులు సామాజిక సేవతోపాటు ఆరోగ్య సేవ కూడా అధిక ప్రాధాన్యత ఇస్తారనడానికి రోటరీ గోల్డ్ సభ్యులే నిదర్శనమని డాక్టర్ గోపి చెప్పారు. వృద్ధుల మధ్య స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఒక తీయని అనుభవంగా ఆయన అన్నారు. వృద్ధుల ఆరోగ్య రక్షణకై వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ డాక్టర్ సతీష్ శ్రద్ధ తీసుకోవడం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, వృద్ధాశ్రమ కమిటీ కార్యదర్శి నేతి, నాగేశ్వరరావు, లంక సాయిబాబు, బదిరెడ్డి వెంకన్న, ఉపేంద్ర డి ఫరేక్, చిరంజీవి రెడ్డి, గోవిందరాజులు, దాసరి సాయికృష్ణ, బల్ల సత్యపాల్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# వాడపల్లి ఖ్యాతి నలు దిక్కుల చాటుదాం

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం జె.ఎస్.ఎన్.రాజు కన్స్ట్రక్షన్స్ అధినేత జంపన సూర్యనారాయణ రాజు అందించిన రూ.12 లక్షల విలువైన బ్యాటరీ కార్లను తన చేతుల మీదుగా ప్రారంభించి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావుకు అందజేశారు. వృద్ధులకు, దివ్యాంగులకు, చిన్నారులకు ఈ బ్యాటరీ కార్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. దాతలను అభినందించారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదన్నారు. బ్యాటరీ కార్ లో దేవాలయం మాడవీధిలో చుట్టు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, యువ నాయకులు బండారు సంజీవ్ నడిపారు. అనంతరం వేంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు, కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, ఎంపీడీవో వెంకట్ రామన్, తాసిల్దార్ రాజేశ్వరరావు, కూటమి నాయకులు ముదునూరి రాంబద్ర రాజు, తోటకూర సుబ్బరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, నరాల శెట్టి వెంకన్న, పాలూరి సత్యనందం, రాకేష్ వర్మ సాధనల శ్రీను, గణిశెట్టి వీరేష్, కొప్పిశెట్టి ప్రసాద్, దండు రాంబాబు, తోట రజిని మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల పోరాటాలను, త్యాగాలను యువత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

వేడుకగా నిర్వహించామన్నారు. దేశం సాధిస్తున్న పురోగతి, సాంకేతిక ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిని సూచిస్తుందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక గేయ, నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4, అన్నార్తుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల నిర్వహణ, వాట్సాప్ గవర్నెన్స్, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, తల్లికి వందనం కార్యక్రమాలపై నిర్వహించిన సాంస్కృతిక గేయ నృత్య ప్రదర్శనలు ప్రజాప్రతినిధులను, అధికారులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను సభాముఖంగా స్మరించుకోవడం జరిగింది. ఈ సాంస్కృతిక ప్రదర్శనలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మొదటి స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో సైంట్ జోసెఫ్ స్కూల్ ఇరుసుమండ నిలిచింది, తృతీయ స్థానంలో బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్ సూర్య నగర్ నిలిచింది. 14 విభాగాల శకటాల ప్రదర్శనలో జిల్లా ఆర్థిక గణాంక శాఖ రూపొందించిన పి4 శకటానికి మొదటి బహుమతి, స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ రూపొందించిన అన్న క్యాంటీన్ శకటానికి రెండవ స్థానం లభించింది. కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ విభాగానికి మూడవ స్థానం, జి.ఎస్.డబ్ల్యు.ఎస్. శాఖ రూపొందించిన వాట్సాప్ గవర్న మెంట్ మనమిత్ర యాప్ శకటానికి నాలుగో స్థానం లభించింది. అనంతరం 74 ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన సుమారు 340 మందికి ప్రశంసా పత్రాలను మంత్రి, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, డిఆర్వో కొత్త మాధవి, ఆర్డీవోలు పి.శ్రీకర్, డి.అఖిల బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో కదలి కాశీ విశ్వేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయ సూపర్నెంట్ రాంబాబుకు ఉత్తమ సేవా పురస్కారం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్: కోనసీమ తిరుమల వాడపల్లి వెంక టేశ్వర స్వామివారి దేవస్థానంలో సూపరెం టోగా విధులు నిర్వహి స్తున్న పులపర్తి రాంబాబు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభు త్వం అందించే ఉత్తమ ఉద్యోగి సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అమలాపురంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం

– టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా

– ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎటపాక,మేజర్న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎక్కడ చూసినా త్రివర్ణపతాక రెపరెపలతో వీధులన్నీ ముస్తాబై ప్రజల్లో ఒక ఉద్వేగ భరిత దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో శుక్రవారం సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని,అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు. వారందరికీ మనం రుణపడి ఉంటామన్నారు.

ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి, టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, మాజీ జెడ్పిటిసి గోదేటి రవికుమార్, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, వార్డ్ మెంబర్ అలవాల వెంకట్రావు, అనుగోజు మురళి, పసుపులేటి రాంబాబు, పాలడుగు నవీన్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





అమలాపురం, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులందరికీ శిరస్సు వంచి నమస్క రించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ కె. మాధవి లు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, అంబేద్కర్ కాంస్యవిగ్రహాలకు పూలమాలలలంకరించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ పటేల్ వంటి ఎందరో గొప్ప నాయకులను మనం నేడు తప్పనిసరిగా స్మరించుకోవాలన్నారు. వారి పోరాటం, వారి ఆశయాలు, వారి త్యాగాలు మనకు నిరంతర స్ఫూర్తినిస్తాయన్నారు. గడచిన 78 సంవత్సరాలలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మనం ఎన్నో విజయాలు సాధించామన్నారు వ్యవసాయం, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, అంతరిక్ష పరిశోధన, వైద్యం వంటి రంగాలలో భారత దేశం ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు.

ఇంకా ఎన్నో సవాళ్లు మన ముందు ఉన్నాయనీ, పేదరికం, నిరుద్యోగం, లింగ వివక్ష, పర్యావరణ సమస్య లు వంటి వాటిని మనం సమష్టిగా ఎదుర్కొనాల్సి ఉందన్నారు. కొత్తగా నిర్మిత మవుతున్న నవ భారతదేశంలో ప్రతి పౌరు డు భాగం కావాలని, యువత తమ ప్రతిభను, శక్తిని దేశ నిర్మాణానికి ఉపయోగించాలన్నారు. భారత దేశం వివిధ సంస్కృతులు, భాషలు, మతాల కలయిక అని, ఈ వైవిధ్యమే మన బలమని, ఐక్యతతో మనం ఏదైనా సాధించగలమని, ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, దేశ సమగ్ర తను, అభివృద్ధిని కాపాడటానికి పునరంకితమవుదామన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, సమగ్ర శిక్ష మొబిలైజేషన్ అధికారి సుబ్రహ్మ ణ్యం, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

– ముువ్వెన్నెల జెండా రెపరెపలు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** తూర్పు ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలంలో శుక్రవారం 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో యాదగిరిశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీ పి గోము వెంకటలక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి ఉషా రాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల కళాశాల, పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్, ఆశ్రమ, ఎంపీపీ పాఠశాలల నందు విద్యా కమిటీ చైర్మన్లు,రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్ నందు స్థానిక సిఐ గౌరీ శంకర్ ఆధ్వర్యంలోస్టేషన్ హౌస్ ఆఫీసర్లు పతాకా ఆవిష్కరణ చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సత్యనారాయణ, జిసిసి కార్యాలయం వద్ద మేనేజర్ గౌరమ్మ, ఐసిడిఎస్ కార్యాలయం వద్దసీడీపీఓ సుజాత అలానే లాగ రాయి, జడ్డంగి,రాజవొమ్మంగి పి హెచ్ సిల నందు వైజాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరదేశీయులు పాలన నుండి మన దేశానికి విముక్తి కల్పించడానికి ఎందరో మహానుభావులు పోరాటాలు, ప్రాణత్యాగం త్యాగం చేశారని వారు చేసిన త్యాగ ఫలమే స్వాతంత్ర్య దినోత్సవం. మనం స్వతంత్రంగా జీవించడానికి హక్కు కల్పించిన రోజే 1947 ఆగస్టు 15 అని నేడు 79వ స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అన్నారు.మన దేశంలో 100% అక్షరాస్యత సాధించిన నాడే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందితుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, స్థానిక సిఐ గౌరీ శంకర్, ఎస్ఐ లు నరసింహమూర్తి, చిన్న బాబు, జడ్పిటిసి జ్యోతి, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, సిహెచ్ సత్య చంద్ర రాణి,కనిగిరి గంగా దుర్గ, వెంకటేశ్వర రాజు, ఎంఈఓ లు సత్యనారాయణ దొర, సూరయ్య రెడ్డి, సి ఆర్ పిలు శ్రీను, విష్ణు, గురు కుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.




## గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పూజ్య బాపూజీ ప్రవచించిన గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రావులపాలెం క్యాంప్ కార్యాలయంలోనూ, అరటి మార్కెట్ యార్డ్ వద్ద త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. భారతదేశ స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలోనే మొదటి, రెండవ స్థానాల కోసం పోటీ పడుతుందని వ్యాఖ్యానించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ మనందరం ముందడుగు వేయాలని సూచించారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం చిన్నారులకు ఎమ్మెల్యే స్వయంగా స్వీట్స్ పంచారు. వారితో కొద్దిసేపు ముచ్చటించారు. భావి భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ గాంధీజీ, నేతాజీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకోవాలని, వారి బాటలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం, కాసా సాగర్, చిన్న కె.వి., కంఠంశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్:** రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో పర్యవేక్షణాధికారి యస్. రాహుల్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కారాగార పరేడ్ మైదానంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. విధుల్లో విశిష్ట సేవలందించిన సిబ్బందికి పురస్కారాలు అందజేశారు. తరువాత జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వేచ్ఛతో పాటు బాధ్యతను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉప పర్యవేక్షణాధికారి ఎమ్. రాజకుమార్ ఖైదీలు రాగద్వేషాలకు అతీతంగా సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఖైదీల కోసం వివిధ ఆటలు, పోటీలు నిర్వహించగా, విజేతలకు పర్యవేక్షణాధికారి బహుమతులు అందజేశారు. అనంతరం ఖైదీల సాంస్కృతిక కార్యక్రమాలు, కళాత్మక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎమ్..రాజ్ కుమార్, కారాగార అధికారులు, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న అధికారులు



**కొత్తపేట,మేజర్న్యూస్ :** విధినిర్వహణలో అంకితభా వంతో పనిచేస్తున్న పలువురు అధికారులు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,కలెక్టర్ మహేష్ కుమార్,ఎస్పి బి. కృష్ణారావు,జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ అందుకున్నారు. కొత్తపేట రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే యన్.ప్రభా కరరావు, డిప్యూటీ తహశీల్దార్ పి.సుబ్రహ్మణ్యం, ఆర్.డి.ఓ సి.సి వి.వెంకటేష్, గ్రామ సర్వేయర్ ఎస్.శ్రీరామ్, ఎలక్షన్ కంప్యూటర్ డి.గణేష్‌లు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వీరందరికీ డివిజనల్ పరిధిలోని తహశీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# సూపర్ సిక్స్... సూపర్ హిట్

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**- తిలక్ రోడ్డులోని కార్యాలయం వద్ద వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గత ఎన్నికల నేపథ్యంలో తమ కూటమి సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించిందని, తమ కూటమి అధికారంలోకి రాగానే ఆ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తిలక్ రోడ్డుని తన కార్యాలయం వద్ద టీడీపీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనస్సు పులకరిస్తుందో... ఏ జెండా చూస్తే యావత్ దేశం గర్వంగా తలెత్తుకుంటుందో... ఏ జెండా చూస్తే ఒక ఉద్వేగం... అనుబంధం కనిపిస్తుందో.... అదే మూడు రంగుల జెండా మన జాతీయ జెండా అని అన్నారు.

ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జెండా... మన తెలుగువాడు రూపొందించిన జెండా మనందరికీ గర్వకారణం.. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. 78 ఏళ్ల పూర్త చేసుకుని త్వరలోనే 100 సంవత్సరాల ఉత్సవాలకు సిద్ధమవుతున్నామని, అందులో భాగంగా ఆజాదిక అమృత్ మహోత్సవం అనే ఒక కార్యక్రమాన్ని తీసుకుని ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో హర్ గర్ తిరంగ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే పారిశుధ్యం పరంగా రాజమహేంద్రవరం నగరానికి ఇంకా స్వాతంత్ర్య రాలేదన్నారు. పారిశుధ్య కార్మికుల కష్టాన్ని మనం గుర్తించాలన్నా పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రజల సహకారం చాలా అవసరమన్నారు. అందరం కలిసికట్టుగా పని చేద్దాం... నగరాన్ని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర కమిటీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి ఆధ్వర్యంలో ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. శశి కిరణ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, రంగరాయ వైద్య కళాశాల) శివ ప్రవంతి (అడ్వకేట్, కాకినాడ జిల్లా కోర్టు) లు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభలోని వారంతా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. తదుపరి ముఖ్య అతిథులు జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గేయాలు ప్రాంగణాన్నంత దేశభక్తి భావనలతో నింపాయి. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర కృషి, పట్టుదలతో వారు ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మనో ధైర్యంతో, దృఢ సంకల్పంతో, పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన త్యాగధనులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. ముఖ్య అతిథి డా. శశి కిరణ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, వ్యక్తిశ్రేయస్సే సమాజ శ్రేయస్సు అని అన్నారు. శివ ప్రవంతి మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సోదరభావం వంటి గొప్ప ఆదర్శాలను ప్రతిష్ఠించిన రోజు ఈ రోజని అన్నారు. ప్రిన్సిపాల్ టి.రమేష్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఉత్తమ పౌరుడుగా తీర్చిదిద్దబడే ఒక సాధనంగా తమ పాఠశాల ఉండడం తమకు గర్వకారణం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి మాట్లాడుతూ 79 స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమని వ్యాఖ్యానించారు. తదనంతరం శ్రీనగర్ పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి, ముఖ్య అతిథులు డా. శశి కిరణ్, శివ ప్రవంతి తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

# అమరవీరుల త్యాగాల ఫలమే మనకి ఈరోజు స్వాతంత్ర దినోత్సవం

**- కోలమూరు గ్రామంలో 60 అడుగుల జాతీయ జెండా స్తంభాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోరంట్ల**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంతో మనం ఈరోజు స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, అమరవీరుల పోరాటం వల్ల స్వాతంత్రాన్ని సాధించుకున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోలమూరు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు మరియు వారి మిత్రబృందం ఏర్పాటుచేసిన 60 అడుగుల నూతన జండా స్తంభంపై, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలందరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సాటిలైట్ సిటీ గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో స్కూల్ మొదటి ర్యాంక్ సాధించిన మిరియాల జయ సందీప్ అనే విద్యార్థికి పదివేల రూపాయలు నగదు బహుమతిని ఎమ్మెల్యే గోరంట్ల అందించారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి బంగారు రాజు, స్టేట్ గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణ గౌడ్, గ్రామాజా అధ్యక్షులు అద్దాల శ్రీను, పాలడుగుల శ్రీనివాస్, తాడేపల్లి నాగరాజు, గోక శ్రీను, ఉడిమూడి సుదీర్, అంగర చిన్నారావు, కాసులమ్మ, బత్తిన రత్నంరాజు, దండమూడి శ్రీహరి , బత్తిన కొండబాబు, నిచ్చిన కోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, పింకీ కోటేశ్వరరావు, గెద్దాడ కృష్ణ, చౌడాడ లాజర్, బైరెడ్డి సరోజినీ దేవి, పాలపర్తి రత్నం, మందపల్లి నూకరత్నం, ఎర్ర రాంబాబు, ఎస్.కె బాషా, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రవళి స్పిన్నర్స్‌లో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రతీ మనిషిలో దేశభక్తి ఉండాలని, సమాజం కోసం ఆలోచించాలని రవళి స్పిన్నర్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు వంక రవీంద్ర నాథ్ అన్నారు. ఆగస్టు 15వ తేదీ శుక్రవారం పెరవలి మండలం ఖండవల్లి రవళి స్పిన్నర్ ప్రాంగణంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా కార్మికుల మధ్య జండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన వంక రవీంద్రనాథ్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశభక్తి కుటుంబం మీద, మానవ సంభాదాలపై మంచి ప్రభావం చూపుతుందని, ఆరోగ్యకర సమాజం కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి జరపాలని రవీంద్ర నాథ్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేసిన కార్మికులకు కానుకలు పంపిణీ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రవళి స్పిన్నర్స్ డైరెక్టర్ వంక రఘువీర్, వంక శ్రావ్య, అధికారులు చంద్ర శేఖర్ , వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం, వీరస్వామి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మల్లేపల్లి గ్రామంలోని జడ్పీ హై స్కూల్ నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వక్తలు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో మహానుభావులు కృషి ఫలితమే నేటి ఈ స్వాతంత్ర్యము అని వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా రామకుర్తి నరసింహం మాట్లాడుతూ మల్లేపల్లి జడ్పీ హైస్కూల్ నందు ఇంటర్ కాలేజీ ప్రారంభంలోనే విద్యార్థుల్లో ఉత్సాహం పెంచేందుకు అత్యున్నత మార్కులు సాధించిన వారికి నగదు బహుకరిస్తామని నరసింహ వాగ్దానం చేశారు. ఆగస్టు 15 సందర్భంగా 2024–25 ఇంటర్ ఫలితాలలో జిల్లా లోనే 2ర్యాంక్ సాధించిన నీలి మౌనికకు 10 వేల రూపాయలు నగదు, అదేవిదంగా పదవ తరగతి ఫస్ట్ ర్యాంకు సాధించిన పోతుల మధు శ్రీ లక్ష్మికి 10 వేల రూపాయలును పోతుల మోహన్ రావు చేతులు మీదుగా అందించడం జరిగిందని నరసింహం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మీ గంగరాజు, సొసైటీ ఛైర్మన్ దిడ్డి వెంకట్రాజు(చిన్న శ్రీను), కాటేపల్లి భద్రం,తెలగరెడ్డి భద్ర రావు, చింతపల్లి భద్రం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి సర్పంచ్ రమణికి ఢిల్లీలో సన్మానం

**- కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అల్లూరి జిల్లాలోని రాజవొమ్మంగి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గొల్లపూడి రమణిఢిల్లీలో ఉత్తమ సర్పంచ్గా శుక్రవారంఅవార్డు అందుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర పంచాయతీరాజ్ మినిస్టర్ వివేక్ భరద్వాజ్ సర్పంచ్ రమణిని ఘనంగా సత్కరించి ఉత్తమ సేవ అవార్డు అందజేశారు. పంచాయతీలో త్రాగునీరు సరఫరా, శానిటేషన్, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేయించడం అలానే పంచాయతీని అభివృద్ధి పరచడంలోఈ అరుదైన గౌరవం దక్కింది. స్థానిక ఎమ్మెల్యే శిరీష భాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, మండల టిడిపి సీనియర్ నాయకులు దంతులూరి శివరామచంద్ర రాజు, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, గణజాల తాతారావు తదితర పార్టీ శ్రేణులు అవార్డు గ్రహీత రమణిని అభినందించారు.

# ఆకట్టుకున్న కవాతు, శకటాల ప్రదర్శన







**– ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విభిన్న ప్రతిభావంతుల నృత్య ప్రదర్శన**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉమా మనోవికాస కేంద్రం విభిన్న ప్రతిభావంతుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేరుగా చిన్నారుల దగ్గరికి వెళ్లి వారితో ముచ్చటించి, ప్రత్యేకంగా అభినంద నందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్, ఎన్సిసీ, దళాలు నిర్వహించిన సాంప్రదాయ కవాతు ఆహూతులను అలరించింది. ఈ ప్రదర్శనలో ఉత్తమ కవాతుకుగాను ప్రథమ బహుమతి ఏఆర్ పోలీస్ కంటింజెంట్, ద్వితీయ బహుమతిని ఎన్ సీసీ నావెల్ యూనిట్, ప్రత్యేక బహుమతిగా బ్యాండ్ మేనేజర్ భాస్కరరావుకు ముఖ్య అతిథి ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 08 శకటాలు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని ప్రదర్శించాయి. తొలుత దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అన్నవరం శ్రీ వీర వేంకట సత్యన్నారాయణ స్వామి ఆలయ శకట ప్రదర్శన జరిగింది.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వేద ఆశీర్వచనలు అందజేశారు. తదుపరి వరుసగా రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించనున్న స్త్రీ శక్తి పథకం ప్రజా రవాణా శాఖ, విద్యా శాఖ తల్లికి వందనం, డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనంబీ పౌరసరఫరాల శాఖ దీపం-2, వ్యవసాయ శాఖ అన్నదాత సుఖీభవ, ముఖ్య ప్రణాళికా శఖ జీరో పావర్టీ పీ4, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (పల్లె పండుగ పంచాయతీ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మంచినీటి చేరువులు, మొక్కలు పెంపకం, జలకళ), పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) శకటాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ శకటాల ప్రదర్శనగాను జిల్లా విద్యా శాఖకు ప్రథమ బహుమతి, జీరో పావర్టీ పీ4 ద్వితీయ, పాడా తృతీయ బహుమతలను కైవసం చేసుకున్నాయి.

**ప్రభుత్వ పథకాల విశిష్టతను తెలియపరిచేలా స్టాళ్లు :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల విశిష్టతను చాటుతూ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. అటవీ, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, సాంఘిక సంక్షేమం ఇతర సంక్షేమ శాఖలు, వ్యవసాయం, ఉద్యానం, పట్టు పరిశ్రమ, ఏపీఎంఐపి, మత్స్య శాఖ స్టాళ్లను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ , ఎస్పీ బిందు మాధవ్, జేసీ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన, ట్రైనీ కలెక్టర్ మానీషా, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ఇతర అధికారులు పరిశీలించారు. ఆయా స్టాళ్లను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ స్టాళ్లుకు సంబంధించి ప్రథమ స్థానం మత్స్య, ద్వితీయ స్థానం కాలుష్య నియంత్రణ మండలి, తృతీయ స్థానం సాంఘిక సంక్షేమం శాఖ అవార్డులు అందుకున్నాయి.

# ఒకే కుటుంబంలో ఇద్దరికి ఉత్తమ సేవా అవార్డులు

**– ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందజేత**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** చింతూరు ఐటీడీఏలో 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ ప్రశంసా పత్రాలు అందుకున్నవారిలో ఒకే కుటుంబానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గుంపెనపల్లి అచ్చమ్మ, చింతూరు డిప్యూటీ ఎంపీడీవో గుంపెనపల్లి మోహన్ ప్రాజెక్టు అధికారి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వీరు ఇరువురు అక్క తమ్ముళ్లు, ఒకే కుటుంబం నుండి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరికీ ప్రశంస పత్రం రావడం పట్ల కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.


# మన స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే ఈరోజు మనం అనుభవించే స్వేఛ్ఛ

**– వైసిపి నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే నేటి స్వతంత్ర భారతం అని వైసీపీ కాకినాడ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న సాగర్ పేర్కొన్నారు. స్థానిక బాలత్రిపుర సుందరి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైసీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న సాగర్ జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం చేసారు. ఈ సందర్భంగా శివ ప్రసన్న మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమం కేవలం ఒక రాజకీయ పోరాటం కాదు, లెక్కలేనన్ని స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యం, త్యాగం మరియు దృఢ సంకల్పానికి సాక్షి. వారి వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నాయకులు ఎంతోమంది బ్రిటిష్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అదేవిధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో అక్రమ కేసులు సాగుతుందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై వైసీపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు రాగిరెడ్డి అరుణ్ కుమార్, బాబీ, సంగాని నందం, నాయకులు అల్లి రాజబాబు, చిట్నీడి మూర్తి, రావూరి వెంకటేశ్వరరావు, వరప్రసాద్, కొనాద దుర్గాప్రసాద్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న తహశీల్దార్ వెంకటలక్ష్మీ



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకట లక్ష్మీ శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## అమర వీరుల త్యాగాలు మరువలేనివి - ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం, మేజర్ న్యూస్:** అమర వీరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాల ఫలమే మనకి ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవమని ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్డీఓ కె.శ్రీరమణి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ఫలాలు ప్రతీఒక్కరూ అందిపుచ్చుకోవాలని ఆమె పేర్కొన్నారు. దీనికి ముందుగా పోలీసులు పోలీసు కవాతు నిర్వహించాగ, ఆర్డీఓ పోలీస్ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డిటిలు ఎం.వి.భానుకుమార్, సిబ్బంది ఆనంద్, రమేష్‌కుమార్, ఆలీషా, రాధ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

**– అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు**



**పెదపూడి, మేజర్ న్యూస్ :** శ్రావణమాసం ప్రారంభంగా గాని మహిళలు అందరూ శుక్రవారం పూజ పై దృష్టి పెట్టి, తమ శక్తి కొలది మహాలక్ష్మి అమ్మవారిని పూజించి లక్ష్మీ కటాక్షం పొందేందుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులోనూ శుక్రవారం లక్ష్మీదేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. మహిళలంతా భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవిని పూజించి తమ కుటుంబం సర్వసౌఖ్యాలతో తులతూగాలని ప్రార్థిస్తూ ఉంటారు. అందులో భాగంగా శ్రావణమాస నాలుగవ శుక్రవారం మండలంలోని, గొల్లల మామిడాడ గ్రామంలో సూర్యనారాయణ పురంలో కొలువైయున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి సుందర వీర రఘురామాచార్యులు మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ త్రిమూర్తులలో ఒకరైన శ్రీమహావిష్ణువు భార్య అయిన లక్ష్మీదేవిని పూజించడం వల్ల పూజించిన వారి కుటుంబంలో సర్వ సౌఖ్యములు, అష్ట ఐశ్వర్యములు, భోగభాగ్యములు, కలుగుతాయని కుటుంబంలో సుఖశాంతులు కలుగుతాయని తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి భార్యలలో ఒకరైన పద్మావతి దేవిని కొలవడం వల్ల కూడా సర్వసౌఖ్యములు చేకూరుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజలలో పాల్గొన్న భక్తులకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి రూపు, రవిక, గాజులు, పసుపు, కుంకుమలు అందించారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు.

# జనసేన పార్టీపై ఎన్టీవీలో వచ్చిన కథనాన్ని తీవ్రంగా ఖండించిన జనసేన నాయకులు



పెరవలి, మేజర్ న్యూస్ : బ్లూ మీడియాలో ఒక ఛానెల్ ఐన ఎన్టీవి ఛానల్ లో నిన్న నిడదవోలు నియోజకవర్గంలో జనసేన పార్టీ పై, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పై ప్రచురించిన కథనాన్ని పెరవలి మండలం జనసేన పార్టీ నాయకులు ఆగస్టు 15వ తేదీ శుక్రవారం ముక్తకంఠంతో ఖండించారు. నిడదవోలు నియోజకవర్గం లో జనసేనకి నామినేటెడ్ పోస్ట్ లకి అభ్యర్థులు కరువు అని, వైసీపీ నాయకులు కు పదవులు ఇస్తున్నారని రుజువు లు లేని, వాస్తవాలకు పొంతన లేని ఆరోపణలు చేయటం దుర్మార్గమని అన్నారు. స్థానిక శాసన సభ్యులు, మంత్రివర్యులు కందుల దుర్గేష్ అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర ప్రజానీకం మరియు నిడదవోలు నియోజకవర్గ ప్రజలు, కూటమి ప్రభుత్వంలో వున్న జనసేనతో పాటు టీడీపీ, బీజేపీ నాయకుల, కార్యకర్తల అభిమానం చూరగొన్నారని, ఇది తట్టుకోలేని వైసీపీ, తన అక్కసుని జనసేన పార్టీ పై, దుర్గేష్ పై వెళ్ళగక్కుతుందని అన్నారు. మరొక సారి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే లీగల్‌గా ఎన్టీవి యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామని అన్నారు. తక్షణమే ఆ టీవీ ఛానల్ యాజమాన్యం మంత్రి దుర్గేష్ కి, జనసేన పార్టీకి క్షమాపణ చెప్పాలని అన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో జనసేన చాలా బలంగా ఉందని, ఇక్కడ ఎటువంటి నాయకత్వం లేనప్పుడే 8 ఎంపీటీసీలు, 2 సర్పంచ్‌లు గెలిపించిన ఘనత నిడదవోలు నియోజకవర్గ జనసైనికుల సొంతం అన్నారు. టీడీపీ, బీజేపీ నాయకులను కలుపుకుంటూ జనసేన నాయకులకు పొత్తు ప్రకారం రావాల్సిన పదవులను మంత్రి దుర్గేష్ ఇస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కూటమి పార్టీల స్థానిక నాయకులు పరస్పర అంగీకారంతో, అందరికి ఆమోదయోగ్యంగా సమర్థులకు సొసైటీ అధ్యక్షులుగా, డైరెక్టర్ లుగా నియమించినట్టు తెలిపారు. వారు ఆరోపించినట్టు ఉండ్రాజవరం మండలం, పాలెంగి సొసైటీ కి అధ్యక్షులు గా నియమితుడైన కాకర్ల నాని అను వ్యక్తి ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన సన్నకారు రైతు అని, జనసేన సీనియర్ కార్యకర్త గా ఉన్నటువంటి ఆ వ్యక్తి పదవి కోసం లక్షలు ఎలా తెస్తాడని ప్రశ్నించారు. మరొక్క సారి ఇలాంటి పచ్చి అబద్ధాలను ప్రచురించి జనసేన పై, కందుల దుర్గేష్ పై అవాకులు, చవకులు పేలితే ప్రజా క్షేత్రం లోనే ఆ ఛానల్‌కు తగిన బుద్ధి చెపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు, అన్నవరప్పాడు సొసైటీ అధ్యక్షులు పొప్పొప్పు నాగేశ్వరావు, కాపవరం సొసైటీ అధ్యక్షులు నందిప చక్రవర్తి, కొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు సలాది సత్యనారాయణ, నాయకులు సంగీత నాగు, యాజుల చెంగల్రావు, మారిశెట్టి రాంబాబు, పూడి శంకర్, చిల్లా నవీన్, పిండి సూరిబాబు, వీరవల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : నగర పంచాయతీ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొని త్రివర్ణ పతాకం ఎగరవేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు. అలాగే అగ్రికల్చర్ డ్రోన్ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో సమరయోధులు వారి జీవితాలను త్యాగం చేసి ప్రాణత్యాగాల ద్వారా స్వతంత్రాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి,వైస్ చైర్ పర్సన్ శిదగం త్రివేణి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి, ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, పసల సూరిబాబు,సూతి బూరయ్య, పెంటకోట మోహన్,చిక్కాల రాజ్యలక్ష్మి,నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ, ఎంపీడీవో సూర్యనారాయణ, ఎంఈఓలు బి అబ్బాయి,లక్ష్మి, తదితర కూటమి నాయకులు కార్యాలయ సిబ్బంది



తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రామలింగేశ్వరరావు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. కార్పెంటర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




– విద్యార్థి యువత నైపుణ్యవంతులుగా తయారై
వికసిత భారత్‌లో భాగస్వామ్యం కావాలి
– అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యూత్ రెడ్ క్రాస్ వింగ్ కంటింజెంట్ చే గౌరవ వందనం స్వీకరించారు. డాక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతూ 78 వసంతాలు పూర్తి చేసుకుని 79 వ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని ఇది భారతీయుల పెద్ద పండుగని అన్నారు. స్వాతంత్ర సమరయోధులకు, వీర జవాన్లకు మనం ఎప్పుడు రుణపడి ఉండాలని, అన్ని రంగాల్లో రాణించి ప్రపంచ దేశాలకు తలమానికంగా కావాలని, విద్యార్థులు తాము ఎంచుకున్న మార్గంలో అద్భుత ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. యువత నైపుణ్యవంతులుగా తయారవ్వాలని, అవినీతి రహిత సమాజం వైపు వెళ్ళినప్పుడే అద్భుత ఫలితాలు సాధించగలమని, విద్యార్థి యువత ఆరోగ్యకరంగా ఉంటూ, తమ లక్ష్యాలపై దృష్టి సారిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అందుకు అధ్యాపకులు మార్గదర్శకత్వాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. తదుపరి మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక మరియు క్రీడా పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. విద్యార్థులు సాంస్కృతిక అంశాలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వింగ్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ కె కరుణ, డి బ్యూలా , ఎండి షాహిద్దీన్ , వైస్ ప్రిన్సిపాల్ సత్య నారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని, ఎం శ్రీనివాస రావు, సురేఖ ,మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వేడుకలకు దూరంగా వ్యవసాయ శాఖ

– కార్యాలయం తెరవకపోవడంతో శిథిలావస్థకు
– ఏవో అందుబాటులో లేక రైతులు అవస్థలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు అంబరాన్ని అంటేలా సాగుతుండగా ఆత్రేయపురంలో మండల వ్యవసాయ శాఖ మాత్రం వేడుకలకు దూరంగా నిలిచింది. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి అమరవీరుల త్యాగాలు తలుచుకుంటూ జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం సిబ్బంది మాత్రం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన దాఖలాలు కనిపించలేదు. మండల స్థాయి అధికారులకు వేడుకలు నిర్వహించే తీరిక లేకపోతే, గ్రామ సచివాలయ వ్యవసాయ అధికారులతో అయినా జాతీయజెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించకపోవడం పట్ల పలువురు బాహాటంగా విమర్శించారు. ఈ విషయం ఇలా ఉండగా వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో లేకపోవడం వలన పలువురు రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకునేందుకు రైతులు రైతులు కార్యాలయానికి వెళుతుంటే సంబంధిత అధికారులు ఎవరు లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులలో సమన్వయ లోపం ఉండడంతో ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు చేరవేయడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలగజేసుకుని రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

– ఆవిష్కరించిన ఎమ్మెల్యే



అనపర్తి, మేజర్ న్యూస్ : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోనిక చోట్ల స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జాతీయ పతాకన ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ, ప్రభుత్వ కార్యాలయంలోనూ, ప్రభుత్వ హాస్పిటల్, యూనియన్ ఆఫీస్ తదితర అనేక చోట్ల సంబంధిత అధికారులు, నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అనేక మంది మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో కోసం అనేకమంది తమ ప్రాణాలను త్యాగం చేసి, భారతదేశాన్ని స్వేచ్ఛా, స్వాతంత్ర వైపు నిలబెట్టారని అన్నారు. అటువంటి స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లోనూ మనం నడవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటేశ్వరరావు ఉత్తమ సేవా అవార్డు



కొత్తపేట,మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రం అమలాపురంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పురస్కారాన్ని కొత్తపేట డివిజన్ ఉద్యాన శాఖ, అధికారి జి కోటేశ్వర రావు అందుకున్నారు. శుక్రవారం అమలాపురంలో జరిగిన వేడుకల్లోకార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరిం చారు. పురస్కారం అందుకున్న కోటేశ్వరరావును జిల్లా ఉన్నతాధి కారులు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, వ్యవసాయ అధికారులు స్థానిక రైతులు, తదితరులు అభినందించారు.

# లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో - సిబియస్ఇ యోగాసన వేడుకలు











**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఉండూరులో గల లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆగష్టు 15, 16, 17 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న యోగాసన పోటీలు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. సిబియస్ఇ సౌత్ జోన్-1 (2025-26) యోగాసన కాంపిటీషన్ కి లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా మారింది. శుక్రవారం నాడు పాఠశాల ఆవరణలో ఒక వైపు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను, మరియొక వైపు యోగాసన పోటీలను అతిథుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాత్మక సిబియస్ఈ సౌత్ జోన్ - 1 (2025-26) యోగాసన పోటీలకు ముఖ్య అతిథిగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, గౌరవ అతిథులుగా పెద్దాపురం నియోజకవర్గం ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప, అతిథిగా ఆదిత్య విద్యా సంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ దీపక్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ నలమిల్లి సుగుణారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనతో ఈ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మన మనస్సును, ఆత్మను శరీరాన్ని ఏకం చేసే ప్రక్రియగా, చదువుతో పాటు యోగ విద్యను అభ్యసిస్తూ, ఎంతటి కష్టమైన ఆసనాలనైనా చకచకా వేసే ఈ బాలురందరి ప్రతిభ ప్రశంసనీయం అని అన్నారు. పెద్దాపురం నియోజకవర్గం ఎమ్ఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ మానసిక ఉల్లాసం, ప్రశాంతతను చేకూర్చే యోగాను ప్రతీ విద్యార్థి సాధన చేయాలని యోగా చేయడం వల్ల కోపం, ఆవేశం నియంత్రణలో ఉంటాయని తెలియచేశారు. ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా. నల్లమిల్ల శేషారెడ్డిగారు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్లో ఇంతమంది ముఖ్య అతిథుల సమక్షంలో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. స్వాతంత్ర్యం సంపాదించడానికి ఎంతో మంది వీరులు కారణమని, వారి త్యాగ ఫలమే ఈ రోజు మనం స్వేచ్ఛగా జీవించడానికి కారణమని వారి గొప్పదనం తెలియజేశారు. అలాగే సిబిఎస్ఇ 1 (2025-26) యోగాసన పోటీలు లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ నందు నిర్వహించడం హర్షనీయమని తెలియజేశారు. లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డా. సుగుణారెడ్డి మాట్లాడుతూ ఈ యోగాసన పోటీలకు తమిళనాడు, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి నుండి సుమారు 400 మంది విద్యార్థులు వచ్చారని, అండర్ 14 (బాలురు), అండర్ 17 (బాలురు), అండర్ 19 (బాలురు) విభాగాలలో ఈ యోగాసన పోటీలు వ్యక్తిగత, జట్టు విభాగాలలో రిథమిక్ ఆర్టిస్టిక్, ట్రెడిషినల్ కేటగిరీలలో ఉంటాయని తెలియజేశారు. ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ దీపక్ రెడ్డి మాట్లాడుతూ యోగాసనాలు పిల్లల శరీరాన్ని బలంగా తయారు చేస్తాయి. నడుము, వెన్నెముక, చేతులు, కాళ్లు మొదలైన భాగాల్లో బలాన్ని పెంపొందించ డంతో పాటు, రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతాయి. ధ్యానం, ప్రాణా యామం వల్ల పిల్లల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, పెరుగుతాయి. పాఠశాల ప్రిన్సిపాల్ వందన బోప్రా మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు, న్యాయ నిర్ణేతలు, యోగా కోచ్‌లు ఈ కార్యక్రమములో తెలియజేశారు. లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చిఫాస్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలియజేశారు.

## స్వాతంత్ర్య సమరయోధులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** స్వాత ంత్ర్య సమర యోధుల అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ పయ నిద్దామని తహశీల్దార్ సిహెచ్. వెంకట లక్ష్మీ పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయ ంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ప్రతీఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుంచుకోవాలని, అలాగే స్వాతంత్ర్య సమరయోధులందరిని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రమణ, డిటి లక్ష్మీకుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏటిఓ ఎ.కాళికృష్ణ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ ఎస్.ఈశ్వరి, సిబ్బంది టి.భార్గవ రామ్, శేషకుమారి, శ్రీలత, వెంకటలక్ష్మీ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎఎంసి ఛైర్మన్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉన్నత శ్రేణి శాఖ కార్యదర్శి దేశరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ నూనె మంగాలక్ష్మీ రామారావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్‌ఛైర్మన్ మాదిరెడ్డి చంద్రశేఖర్, కమిటి సభ్యులు చాగంటి వరలక్ష్మీ, జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ), రేలంగి వెంకట్రావు, గుత్తుల సూర్యావతి, పలువురు కమిటి సభ్యులు, కార్యాలయ సిబ్బంది శ్రీదేవి, కె.వి. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం గడ్డు పరిస్థితులలో ఉన్నప్పటికీ ప్రతిఒక్క హామీ అమలు



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్రం గడ్డు పరిస్థితులలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిఒక్క హామీని అమలుచేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ (బాబి) పేర్కొన్నారు.

ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని స్త్రీ శక్తి పథకం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి కాకినాడ ఆర్.టి.సి కాంప్లెక్స్ ను సందర్శించి మహిళలను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా కటకంశెట్టి బాబి మాట్లాడుతూ రాష్ట్రం గడ్డు పరిస్థితులలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిఒక్క హామీని అమలుచేయడం జరుగుతుందని, ఈ మేరకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, దానిలో భాగంగా మహిళలకు అధిక ప్రధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణాలను అందించడం జరిగిందని తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి నారా లోకేష్ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, కముజు నెహ్రూ, ఏటుకూరి నాగమణి, కంచిమర్తి లావణ్య, అప్పలరాజు, చోడిశెట్టి కృష్ణ, మార్కండేయులు, మందరపు చిట్టిబాబు, గుడాల లోవరాజు, సహదేవుడు, రుతల రవి, నక్క రాజు, ముమ్మిడి పుష్పలత, రామారావు, నాగరాజు, మద్దాల రామారావు, బుసకల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన డిఎల్‌పిఓ బాలామణి





పెద్దాపురం, మేజర్ న్యూస్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పెద్దాపురం డివిఎల్‌పిఓ కార్యాలయంలో డివిల్ పిఓ ఎం.బాలామణి శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధనలో అమర వీరుల త్యాగాలు మరువలేనివని, స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ పయనిద్దామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ మైథిలి, సిబ్బంది రెడ్డి, వెంకట్, సత్యనారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి పెంకే సత్యవతి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యాక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి, ఏఓ సత్యనారాయణ మూర్తి, సిబ్బంది సుధాకర్, మహేష్, రోజా, లీల, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం, క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో చిత్రలేఖనం, క్రీడలలో గెలు పొందినవిద్యార్థిని విద్యార్థులకు బహుమతులు,మెమంటోలు అందజేశారు. చిత్రలేఖనం, క్రీడలలో ప్రతిభ కనబరచడంతో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పరిష్కరించుకొని శుక్రవారం పాఠశాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు చేతుల మీదగా అవార్డులు ఇవ్వడం జరిగింది. పి ఎం సి కమిటీ ఛైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా హెచ్ఎం ఆదిలక్ష్మి మాట్లాడుతూ దేశ నాయకుల స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొనివిద్యార్థులు మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఒడుగుల జ్యోతి, గొల్లపూడి పెద్దిరాజు, ఎంపీటీసీలు గంగదుర్గ , సత్య చంద్రరాణి, ముప్పన కేశవ్, సావిత్రి, బి వి ఎస్ ఎన్ గుప్తా, పెదిరెడ్ల సత్తిబాబు, కనిగిరి వీర బాబు, కమిటీ సభ్యులు మిరియాల వెంకట రమణ, కె ప్రశాంత్ కుమార్, రాంబాబు, తూరంగి కృష్ణ, రవి ఉపాద్యాయులు పాల్గొన్నారు.

### స్వచ్ఛరథం ప్రారంభం - ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు తొలి అడుగు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశాల మేరకు "స్వచ్ఛరథం" కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలో స్వచ్ఛరథం ఇంటింట తిరుగుతూ గృహాల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించనుంది. సేకరించిన ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గృహిణులకు స్నానం సబ్బులు, బట్టలు ఉతికే సబ్బులు, నూనె ప్యాకెట్లు, పసుపు, బెల్లం, చింతపండు, ఉల్లిపాయలు వంటి నిత్యావసర వస్తువులు అందజేస్తారన్నారు. పల్లెల్లో పెరుగుతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి, గ్రామాలను శుభ్రంగా ఉంచడానికి ఈ కార్యక్రమం ఒక మోడల్‌గా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా సహకరించాలని ఆమె కోరారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్వచ్ఛరథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, "అందరం కలిసికట్టుగా కృషి చేసి జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, ఎస్పీ డి నరసింహా కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిపిఒ పి.శాంతామణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ భారతీయుడు త్యాగమూర్తులను స్మరించుకోవాలి







**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**
**- ఏజెన్సీలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** భారతదేశ స్వాతంత్రం కోసం అసువులు బాపిన త్యాగమూర్తులను గుర్తుంచుకునే బాధ్యత ప్రతి భారతీయ పౌరుడుపై ఉందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ నొఖ్వాల్, డీఎఫ్ఓ రవీంద్ర ధామ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి సాయి ప్రశాంత్ ముఖ్యఅతిథులుగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీతోపాటు ఎందరో మహానుభావులు దేశం కోసం ఉప్పు సత్యాగ్రహం చేసి శాంతియుతంగా భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందన్నారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చింతూరు రంపచోడవరం డివిజన్లో 11 మండలాలలో ఉమ్మడి ప్రభుత్వం ద్వారా పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి ఉపయోగపడే విధంగా అదేవిధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన సంక్షేమ కార్యక్రమాలు పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె తెలిపారు.

ఏజెన్సీలోని గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్యతో విద్యను అందించి రానున్న రోజుల్లో చదువుకున్న ప్రతి యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముందుగా మార్చ్ ఫాస్ట్‌లో 12 పాఠశాలలు పాల్గొనగా మొదటి ప్రైజ్ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ హై స్కూల్ ఇర్లపల్లికి, రెండవ ప్రైజ్ ఏపీ ఆర్.ఎస్. జూనియర్ కాలేజ్ బాలికలు రంపచోడవరం వారికి, మూడవ ప్రైజ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ముసురుమిల్లి పాఠశాలకు అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో 15 పాఠశాలలు పాల్గొనగా మొదటి ప్రైజ్ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల బాలికలు ఇర్లపల్లికి, రెండవ బహుమతి డీఎడ్ కాలేజ్ రంపచోడవరం విద్యార్థులకు, మూడవ బహుమతి గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల బాలికలు రంపచోడవరం వారికి కమిటీ ద్వారా ఎంపిక చేసి మార్చ్ ఫాస్ట్ అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది అదేవిధంగా ఏజెన్సీలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఉత్తమ సేవలందించిన ఉత్తమ సేవలందించిన 145 మంది అధికారులకు సిబ్బందికి ఉత్తమ సేవలు అందించినందుకు శాసనసభ్యురాలు చేతుల మీదుగా ఎస్టీ కమిటీ చైర్మన్ చేతులు మీదుగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదుగా సబ్ కలెక్టర్ చేతులు మీదుగా డీఎఫ్ఓ వారి చేతుల మీదుగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వారి చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి హృదయపూర్వకంగా ముఖ్య అతిథులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కె.శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, ఏపీవో జనరల్ డి.ఎన్.వి. రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, డిఎల్‌డివో కె.కోటేశ్వరరావు, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, ఏడిఎం అండ్ హెచ్ఓ డేవిడ్, ఏపీడి వెలుగు దేగలయ్య, జిసిసి డిఎం జయశ్రీ, ఉపాధి హామీ పథకం ఏపీడి బి.సత్యనారాయణ, సిడిపిఓ కే ఉమా, ఏపీ ఈపీడీసీఎల్ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ గాబ్రియల్, పీహెచ్ఓ దేవదానం, స్థానిక నాయకులు పెంటపాటి అనంత మోహన్, వై.నిరంజనీ దేవి, అడబాల బాపిరాజు, చవలం బాపిరాజు, పి.సురేష్, బి.వెంకన్న, డిప్యూటీ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, భవాని, నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, బి.ఎస్.కుమార్, శ్రీనివాసరావు, పద్మావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కలిమికోట కృష్ణ, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్, ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టౌన్ హాల్‌చే స్కాలర్ షిప్పులు పంపిణీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక టౌన్ హాల్లో విశేష కార్యక్రమాలను కమిటీ అధ్యక్షులు జి. సత్యనారాయణ మూర్తి (నానాజీ) ప్రారంభించారు. తొలుత జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు నానాజీ కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య కలిసి ఎగరవేసి అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా టౌన్‌హాల్ లో పనిచేస్తున్న సిబ్బంది పిల్లలు 33 మందికి సుమారు 70 వేలు దాకా స్కాలర్షిప్లను పంపిణీ చేశారు.

కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన టౌన్ హాల్ ప్రాంతానికి గాంధీ మహాత్ముడు సైతం వచ్చారని, ఆ జ్ఞాపకార్థంగా ఆనాడు గాంధీ మహాత్ముని పాలరాతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ విగ్రహానికి అందరూ పుష్పమాలలను సమర్పించి భక్త్యాంజలి ఘటించారని పున్నయ్య చెప్పారు. సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహణకు టౌన్ హాల్ కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని అందుకు సభ్యుల సహాయ సహకారాలే కారణమన్నారు. పాఠశాల విద్య నాభ్యసిస్తున్న 33 మంది బాల బాలికలకు ఫీజుల నిమిత్తం 70 వేలు మొత్తాన్ని అందజేశామని పూర్ణయ్య వివరించారు. ప్రతి సంవత్సరం స్వతంత్ర దినోత్సవ వేడుక సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఒక ఆనవాయితీగా పెట్టుకున్నామని అందుకు సహకరిస్తున్న సభ్యులందరికీ పాబోలు చిన్న పున్నయ్య ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ స్వీట్లు చాక్లెట్లను సభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశామన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రఘునాథ్, సంయుక్త కార్యదర్శి వి.వి.సుబ్రహ్మణ్యం, కోశాధికారి సూర్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు నెక్కంటి శ్రీనివాస్, పెద్దిరెడ్డి సతీష్, సుసర్ల సుబ్రహ్మణ్యం, శివప్రసాద్, సత్యనారాయణ, బసవ ప్రసాద్, రామచంద్రరాజు, వెత్సా ఆనంద్, చార్మినార్ వర్మ, సుబ్రహ్మణ్యేశ్వర రావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## 'స్త్రీశక్తి' ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ హామీల్లో మరో హామీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హామీల అమలులో చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శిరీషదేవి అన్నారు. రంపచోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శుక్రవారం స్త్రీశక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మరో హామీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం నెరవేర్చినట్లు తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలో మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు, ఆధార్, ఓటర్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వం గుర్తించిన పత్రంతో ప్రయాణం చేయవచ్చునని అన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఎఎమ్‌సి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ నిరంజనిదేవి, బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి పాల్గొన్నారు.

## ఎంపీ క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ ఎంపీ వారి క్యాంప్ కార్యాలయంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## లక్షలాది మంది త్యాగ ఫలం స్వాతంత్రం

**- స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలతో మంత్రి దుర్గేష్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యక్షంగా కలుసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మన దేశ స్వాతంత్ర్యం లక్షలాది మంది త్యాగ ఫలితం. ఆ త్యాగాలను స్మరించుకుంటూ వీరి వారసులను గౌరవించడం మనందరి కర్తవ్యం. ప్రభుత్వ పరంగా, సమాజ పరంగా వీరికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలిసిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల్లో శ్రీ ఆకెట్ల గంగరాముడు (శ్రీరంగపట్నం గ్రామం) గారి కుమార్తె చావలి రామలక్ష్మి, శ్రీ నెక్కంటి చంద్రవతి (దోసకాయలపల్లి గ్రామం) వారి కుటుంబ సభ్యులు నెక్కంటి ఆదినారాయణ, వెంకటేశ్వరరావు, బలరాం, శ్రీ క్రోవిడీ లింగరాజు (రాజమహేంద్రవరం) మనవడు క్రోవిడీ భాస్కర్ రావు,శ్రీ కారుమూరి మార్కండేయులు (రాజమహేంద్రవరం) కుమారుడు నాగవిశ్వనాథంలు ఉన్నారు. వారందరికీ మంత్రి పూలమాలలు వేసి సన్మానించి, శుభాకాంక్ష పత్రాలు అందజేశారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.